మాహియా అనేది పంజాబీ జానపద కవితా విధానం.
ఇందులో మూడు పాదాలుంటాయి.
మొదటి, మూడవ పాదాలకు ప్రాస ఉంటుంది.
రెండవ పాదం లేకున్నా కవితకు అర్థం ఉంటుంది.

నేను తెలుగులో కొన్ని మాహియాలు రాశాను.
చదివి అభిప్రాయం తెలియజేయండి.

పల్లె ఒడిలొ పుట్టాను.
బతుకు మీద ఆశలు పెరిగి
పక్కకెలా జరిగాను?

రోజంతా గడిచింది
ఇక తప్పనిదొకటుంది
రాతిరి వచ్చేస్తుంది.

ఊహల ఈ ఉయ్యాల
తలకిందులుగా ఉంది!
చక్కగెలా చెయ్యాల?

నడిచొచ్చే స్వప్నాలు
నడి రోడ్డున గజిబిజిగా పడి
పగిలినాయి! ఇకచాలు!!

పేదవాడి కడుపే ఆకలి
ఏ రకంమయినా ఒకటే!
కలవారికి నిలువున ఆకలి!!

కోరికలు కోట్లుగ ఉన్నయ్
కామన్నది ఎవరికి తెలుసు?
ఆశలు పలు మెట్లుగ ఉన్నయ్!

ప్రతి సంగతి అరకొరగుంది
తెలవారితె వెలుగొస్తుంది
నిద్ర కూడ అవసరముంది!

కామన్నది కాకమానదు
ఎదిరోస్తి గాలి నిలవదు
రేపన్నగి రాక మానదు!

కొలనులోన కలువలు పూస్తయ్
ఆధారం ఉంటే తాలు
ఆలోచనలెన్నో వస్తయ్!

ముందుకు పదమంటాడు
ముక్కు పెద్దదేమో పాపం!
దారి తడుముతుంటాడు!!